విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 20, మే 2023

జగనన్న ఇళ్ల నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతాయి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు అని, రాష్ట్రవ్యాప్తంగా సిఆర్‌డిఏ పరిధిలో 31లక్షల ఇల్లు నిర్మాణం చేపట్టి ఇస్తామని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరక లేకపోవడం కల కలగానే మిగిలిందని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 31 లక్షలు ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల 70 వేల ఇల్లు మాత్రం పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. ఎన్నికలు దగ్గర వస్తున్నాయి, మరి సంవత్సరంలో ఇంకా 26లక్షల ఇల్లు ఎప్పుడు పూర్తి చేస్తారు. ఇప్పటివరకు నిర్మించిన జగనన్న కాలనీలలో ఇంతవరకు డ్రైనేజీ, నీటి వసతులు, సిసి రోడ్లు సౌకర్యం కూడా ఎక్కడ కనిపించలేదు. ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి అదేవిధంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తి అయినప్పటికీ మిగిలిన పదిశాతం పూర్తిగా నిర్మాణంచేపట్టి లబ్ధిదారులకు ఇవ్వలేని పరిస్థితినెలకొంది. జగనన్న ఇళ్ల నిర్మాణం బాగా పూర్తి కావాలంటే మీరిచ్చే 1,80,000 దేనికి కాదు. కనీసం ప్రతి లబ్ధిదారునికి గృహ నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా మీరిచ్చే సెంటు స్థలం ఎందుకు కాదు.కనీసం రెండు సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.నరసింహులు, రాయదుర్గం పట్టణ ఇంచార్జ్ ఎం.నాగరాజు, ఎం. తిప్పే స్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

▸ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి, చిరంజీవి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి, చిరంజీవి సంయుక్తంగా డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకుండా నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని పాఠశాలలు సిబిఎస్ పేరుతో ఫీజుల దోపిడీ చేతున్నాయని,7వ తరగతి వరకు అనుమతి ఉండగా 10వ తరగతి వరకు అడ్మిషన్లు చేసు కుంటున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శులు ఆనంద్,వంశీ, జగదీష్, రాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ దుర్గం టౌన్ : ముందస్తు అడ్మిషన్లతో ప్రచారాలు చేసుకుంటూ కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఉన్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మార్పీ భవన్‌లో ఎంఈఓ విజయకుమార్ రెడ్డి నిబంధనలతో కూడిన వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ పట్టణంలో పలుచోట్ల ప్రైవేట్ పాఠశాలలు బ్యానర్లు దర్శనమిస్తున్నాయని, విద్యార్థిని విద్యార్థులు తల్లి దండ్రుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే రాబోవు రోజుల్లో ఉద్యమాలకు వెనకాడ ఇవ్వమని వారు పేర్కొన్నారు. విద్యాశాఖ అధికా రులు మామూళ్ల మత్తులో మునిగిపోయారని, అందులో భాగంగానే ప్రైవేట్ జూనియర్ కార్పొరేట్ పాఠశాలలు ఆడింది ఆట పాడింది పాటగా చెలరేగుతున్నాయన్నారు. ఏఐఎస్ఎఫ్ తాలూకాఉపాధ్యక్షులు సాయికుమార్ నాయక్, సుధీర్, ప్రణీత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర - రాయదుర్గ: రాయదుర్గం పట్టణంలోని నూతన వ్యవసాయ కార్మిక సంఘం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి ధనుంజయ, కోశాధికారి యోగేంద్ర, నియోజకవర్గ ఉపా అధ్యక్ష కార్యదర్శులు తిప్పే స్వామి, చాంద్, హుస్సేన్, రమేష్, మల్లీ, రాము, మల్లయ్య, నియోజకవర్గ స్థాయి కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి కూలీకీ కేంద్ర ప్రభుత్వం రోజువారి కూలీ ఆరు వందలు రూపాయలు ఇవ్వాలిఅని డిమాండ్ చేశారు. కరువు సీమలో ఉపాధి హామీ గడ్డపార లేవు, మజ్జిగ పంపిణీ , నీటి సరఫరా ఏటువంటి ప్రాథమిక చర్యలు చేపట్ట లేదు. పంటలు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం కూలీల మీద చొరవ తీసుకొని వారికి అవసరమైనటువంటి పరికరాలు అందించాలి, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ తాలూకా ప్రధాన కార్యదర్శి నాగార్జున, సిపిఐ పట్టణ కార్యదర్శి కోత్రిష్, నరసింహులు, సిపిఐ నాయకులు తిప్పే స్వామి, అంజి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం తయారీ పుట్ పాత్,అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, అలాగే జాతీయ రహదారి ఫుట్పాత్ పై ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు కట్టి పాదాచారులకు ఇబ్బంది కలగజేస్తున్నారని, ఫుట్ పాత్ అక్రమ కట్టడాలు తొలగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కెంగూరి ఏర్రిస్వామి డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో నాసిరకం తయారీ పద్ధతులు పెరిగి ప్రమాదకరంగా తయారయ్యాన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా కు వినతి పత్రం అందజేశారు. వినతి లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాలు నడుపుతున్నారని, మండల కేంద్రంలోని పాత చెక్ పోస్ట్ దగ్గర జాతీయ రహదారి -42 కు ఇరు వైపుల సిమెంట్ ఇటుక తయారీదారులు ఇటుకల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా నిర్వాహకులు ఇష్టానుసారంగా ఇటుకలు తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సిమెంట్ ఇటుకల తయారీ దారులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇసుక బదులుగా డస్ట్ వాడి సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్నారన్నారు. అలాంటి నాసిరకం ఇటుకలు వలన భవనాల స్థిరత్వాన్ని దెబ్బతీస్తూ కాలక్రమేణా పగుళ్లు, నాసిరకం మరియు క్షీణతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆ నిర్మాణాలలో నివసించే లేదా పని చేసే వ్యక్తుల జీవితాలకు మరియు శ్రేయస్సుకు ప్రత్యక్ష ముప్పును కలిగిస్తుందన్నారు. అధిక నాణ్యత సిమెంట్ ఇటుకలను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత మరియు నాణ్యత లేని ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాల గురించి వినియోగదారులు తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిమెంట్ ఇటుకల తయారీ దారులపై చర్యలు తీసుకోవాలని అలాగే వాటిని సీజ్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర-విడపనకల్లు: అమరజీవి కామ్రేడ్ సుందరయ్య ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే మన హక్కులను మనం రక్షించుకోవడమేనని సిపిఎం నియోజకవర్గ నాయకులు రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చరావులపల్లి సుందరయ్య 38వ వర్ధంతికి సందర్భంగా విడపనకల్లు హమాలీ యూనియన్ కార్యాలయంలో నందు పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో నారాయణ, ఎల్లప్ప, నాగరాజు, బాలరాజు, రాము, ఈశ్వర్ పాల్గొన్నారు..

కూడేరు : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం కూడేరు లోని సిపిఎం కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. ఆయన సేవలు. ఎనలేని వని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారాయణరెడ్డి, కరీం, మల్లికార్జున, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భాష్యం నారాయణ చైతన్య విద్యాసంస్థలను తక్షణం సీజ్ చెయ్యాలి

▸ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలి ఎంఈఓ కుల్లాయప్ప ని సస్పెండ్ చెయ్యాలని ఆర్డిఓ రవీంద్ర కి ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు మరియు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అక్రమంగా అమ్ముతున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామాలకు వెళ్లి మా విద్యాసంస్థలలో చేరండి అని ముందస్తు గా ప్రచార చేస్తుంనటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తసు పలుకుతూ అక్రమలకు కాసులకు కక్కుతిపడుతున్న ఎంఈఓ పై తక్షణమే చర్యలు తిసులుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ పట్టణ నాయకులు అశోక్ ,సాయి ,రంజిత్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: 2023 జనవరిలో పదోన్నతులు పొందిన వారికే పదోన్నతి ఉత్తర్వులు ఇచ్చి పాఠశాలల స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు శుక్రవారం అనంతపురం జిల్లా డిఈఓ సాయిరాం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 అక్టోబర్ లో పదోన్నతుల జాబితా రూపొందించి ఆ జాబితాలో ఉన్న వారిలో ఎవరైనా పదోన్నతులలో వెళ్లడానికి ఇష్టం లేకపోతే అన్ విల్లింగ్ ఇవ్వవలసిందిగా డీఈఓ కార్యాలయం వారు తెలిపారన్నారు.అంతేకాకుడా అన్ విల్లింగ్ ఇచ్చిన వారి సర్వీస్ రిజిస్టర్ లో ప్రమోషన్ కు నాట్ విల్లింగ్ ఇచ్చినట్లుగా ధ్రువీకరణ సీలు ముద్రించారన్నారు.అయితే ప్రభుత్వం గతంలో ప్రమోషన్లు నిరాకరించిన వారితో సహా మరోసారి తాజాగా జాబితా రూపొందించి అందరికీ అవకాశం కల్పిస్తామని చెప్పడం 2023 జనవరిలో పదోన్నతులు పొందిన వారికి అన్యాయం చేయడమే అవుతుందన్నారు. పాఠశాలలు సుదూరమైనప్పటికీ పదోన్నతులు తీసుకొని విధులు నిర్వహిస్తామని ముందుకొచ్చిన వారికి న్యాయం జరిగేలాగా విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.నెలకు 2500 అలవెన్స్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు చెల్లించలేదని పాఠశాలలో జాయిన్ అయిన తేదీ నుండి సీనియారిటీ లెక్కించి రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. కొత్తగా అందరితోపాటు సీనియారిటీ జాబితా రూపొందించి పదోన్నతులు మరోసారి కల్పించినట్లైతే ఇప్పటికే పదోన్నతులు పొందిన వారిలో కొందరికి పదోన్నతి రాకుండా పోయే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు,ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి, బాధిత ఉపాధ్యాయులు సురేష్,నాగరాజు, పద్మావతి,జయకృష్ణ, వెంకటేష్, పరిమళ,శకుంతల,అధిలక్ష్మమ్మ,లక్ష్మి,,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మరియు జిల్లావైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు డా" జి. నారాయణస్వామి, పొగాకు నియంత్రణ మరియు అసంక్రమిత వ్యాధుల జిల్లా కార్యక్రమ అధికారి మాట్లాడుతూ జాతీయ పొగాకు నియంత్రణ చట్టం సిఒటిపిఎ -2003 అమలు లో భాగంగా శుక్రవారం బహిరంగ ప్రదేశాల్లో, నిషేధిత ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ఆవరణంలో లో ధూమపానం చేయడం పొగాకు ఉత్పత్తుల అమ్మకం వంటి వాటికి జరిమానా విధించడమైనది. పొగాకు మరియు వాటి ఉత్పత్తులను సేవించడం వలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ఈ చటాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలియజేసారు. మండల మరియు పట్టణ స్థాయి ఎన్ఫోర్సెమెంట్ టీమ్ ద్వార నెలకు రెండు పర్యాయములు డ్రైవ్ ద్వారా అవగాహన కల్పించి ,అతిక్రమించిన వారికి సిఒటిపిఎ -2003 యాక్ట్ అమలు చేస్తామని తెలియజేసారు. తర్వాత పట్టణంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మునిసిపల్ గెస్ట్ హౌజ్, నెహ్రూ మున్సిపల్ స్కూల్ ముందు అనధికార పొగాకు విక్రయ దారులకు ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా అవగాహన కల్పించి చలాన్ రూపంలో జరిమాన విధించడమైనది.మొత్తం 700 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, యన్. సి .డి ఫ్లోరోసిస్ ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేరుశనగ విత్తనాల రిజిస్ట్రేషన్



విశాలాంధ్ర-రాప్తాడు: ఖరీఫ్ సాగుకు సం బంధించి వేరుశనగ సబ్సిడీ విత్తన పంపి ణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఆయా గ్రామాల పరిధిలోనే రైతుభరోసా కేంద్రాల్లో విత్తనం అవసరమైన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రే షన్ అయిన వెంటనే రైతులు తమ వాటా డబ్బులు ముందుగానే రైతు భరోసా కేంద్రా ల్లో జమ చేయాల్సి ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతుభరోసా కేం ద్రాల వారీగా డిమాండ్‌ను అంచనా వేసి కేటాయింపులను పూర్తి చేశామన్నారు. ఒక్కో రైతుకు మూడు బస్తాల సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ చేస్తామ న్నారు. ఏఓ శుభకర్ తెలిపారు. వేరుశనగ ఒక క్వింటాలు పూర్తీ ధర రూ.9300 ఉండగా సబ్సిడీ రూ. 3720పోనూ రైతు వాటా రూ.5580 చెల్లించాలన్నారు. ఒక బస్తా ధర రూ.1674లుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్‌బికె సిబ్బందికి నగదు మొత్తం చెల్లించి రసీదు తీసుకోవాలన్నారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు మరింత మెరుగ్గా పరిష్కారం

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లోని ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపించేందుకు వీలుగా జగనన్నకు చెబు దాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిం చిందని ఆదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహశీల్దార్ లక్ష్మీనరసింహ సూ చించారు. రాప్తాడు మండల పరిషత్ కార్యా లయంలో శుక్రవారం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు వర్క్ షాప్ నిర్వహించారు. అర్హులై ఉండి ఎవరి కైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే వారిని గుర్తించి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సచివాలయం లో సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఇంచార్జి ఎంపీడీఓ రత్నాబాయి ఉన్నారు.

గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ



విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని చందన గ్రామంలో డోలమైట్, మైనింగ్ కోసం టోపీ ఖాన్ పేరిట దరఖాస్తులు అధికారులకు అందాయి. వీటి ఏర్పాటు కోసం డి. ఆర్. ఓ గాయత్రి దేవి, ఆధ్వర్యంలో శుక్రవారం చందన గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ,తమకు ఎలాంటి నష్టం జరగకుండా మైనింగ్ జరిగితే అభ్యంతరం లేదని శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ లో చందన పంచాయితీ గ్రామస్తులు అన్నారు. అనంతరం మైన్స్ యజమాని టోపీ ఖాన్ మాట్లాడుతూ రహదారుల, రోడ్ల నిర్వహణ, ప్రజా రహదారిపై గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, నీటి సేకరణ నిర్మాణాలు, గ్రామంలో ఆరోగ్య శిబిరం వంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పకుండ చేస్తామని,ప్రజా అభిప్రాయ సేకరణ సమయంలో వచ్చిన సూచనల ఆధారముగా, జిల్లా అధికారుల స్థానిక గ్రామాధికారుల సహాయంతో కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి అనుసరిస్తామని హామీ ఇచ్చారు. మైనింగ్ ఏ డి నాగయ్య, పర్యావరణ అధికారి శంకర్ రావు, తహసీల్దార్ అలెగ్జాండర్,ఆర్ఐ ఆనంద్ బాబు ఆచారి, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు.

విద్య, వైద్యా రంగానికి ప్రభుత్వమిచ్చే ప్రాధాన్యం అద్భుతం

విశాలాంధ్ర - శింగనమల : ఏపీ సర్కార్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ పాఠశాలల్లోని తదుపరి బ్యాచ్ విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రస్తుతం టెన్త్ క్లాసులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్కరించి నగదు ప్రోత్సాహకం ఇవ్వనుందని, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వమిచ్చే ప్రాధాన్యం అద్భుతమ న్నారు. సీఎం జగన్ స్కూల్లల్లో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రవేశపెట్టిన నాడు-నేడు వంటి అద్భుతకార్యక్రమాలను రాజకీయ విమర్శకులు సైతం అభినందించారన్నారు. ఈ క్రమంలోనే సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారని, ప్రభుత్వ స్కూళ్ళల్లోని టెన్త్ టాపర్లకు సిఎం బొనాంజా ప్రకటించారని, నియోజకవర్గాల్లోని టాపర్లకూ ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశా మన్నారు. ప్రభుత్వస్కూళ్లలో టెన్త్‌లో టాప్ విద్యార్థులకు ప్రోత్సాహకాలకు అంతా సిద్ధమైందని, రాష్ట్ర, జిల్లా స్థాయి టాపర్లకే కాకుండా నియోజకవర్గాల వారీ టాపర్లకూ ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వం తాజాగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, మే 27న జిల్లా స్థాయిలో టాపర్స్‌ను సన్మానించనున్నారని, మొదటి ర్యాంకర్‌కు,50,000 నగదు పురస్కారం, రెండవ, మూడవ ర్యాంకర్‌లకు 30,000, 10,000 రూపాయల ప్రోత్సాహక నగదు ఇస్తారని, మే 31న జరిగే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి టాపర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సత్కరించనున్నారని, మొదటి ర్యాంకర్‌కు 1 లక్ష నగదు పురస్కారం, రెండవ, మూడవ ర్యాంకర్‌లకు వరుసగా 75,000, 50,000 అందజేయనున్నామన్నారు. అసెంబ్లీ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.20వేల రూపాయలు తన వంతు సహాయంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు విరాళంగా ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదిరేపల్లి గ్రామప్రజలు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం పరిశీలన

విశాలాంధ్ర - విడపకల్లు : మండల పరిధిలో గడేకల్ గ్రామపంచాయతీలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు శుక్రవారం పరిశీలించడం జరిగింది. కన్స్ట్రక్షనల్ ఎడి మహేష్ స్థలాన్ని పరిశీలించిన తర్వాత నిర్మాణ పనులు చేపట్టుటకు అనువుగా ఉందని, త్వరలోనే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్ రెడ్డి, విడపనకల్ విద్యుత్ ఏఈ సత్యం, విడపనకల్ వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, సర్పంచ్ సుశీల, లైన్ ఇన్స్పెక్టర్ మాధవ్ గోకుల్, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో వస్త్రదానం, అన్నదానం

విశాలాంధ్ర - యాడికి : మండలంలోని రాయల చెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో శుక్రవారం సువర్చల వృద్ధులకు వస్త్ర దానం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త పరిమి బాలకిషోర్ రెండవ వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆమె కుమారులు నిఖిల్, హర్షల్, కుటుంబ సభ్యులు శ్రీహరి,లక్ష్మీదేవి,రాధమ్మ, వృద్ధాశ్రమ నిర్వాహకులు కృష్ణవేణి, విక్రమ్ పాల్గొన్నారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - కణేకల్లు : కనేకల్ మండల కేంద్రంలోని చిక్కనేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా గణేష్ పూజ, రుద్రాభిషేకం, శివాష్ట స్తోత్రం, తదనంతరం మంగళ హారతి, మంత్రపుష్పం మొదలగు పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ ధర్మ కర్త ప్రసాద్ రెడ్డి తెలిపారు.

నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందించండి

విశాలాంధ్ర-లేపాక్షి: ఈ ఏడాది రైతన్నలు పెద్ద ఎత్తున వేరుశనగ పంటను సాగు చేయడానికి సిద్ధమవుతున్నారని వారికి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అధిక సబ్సిడీతో అందజేసి రైతుల్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు గోవింద్ రెడ్డి, కెవి చలపతి వెంకటేశులు లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం లేపాక్షి లో నీ కంచి సముద్రం లేపాక్షి లోని ఆర్.బి.కెలను వారు పరిశీలించారు. రైతుల కు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేరుశనగ విత్తన కాయి నీ నాణ్యత పరిశీలించి. రైతుకు అందజేసే ముందుగా వ్యవసాయ అధికారులు ఆ విత్తనాన్ని ప్రత్యేక శ్రద్ధతో మొలకలు ఏర్పడిన అనంతరమే రైతులకు అందజేయాలని సూచించారు. కంచి సముద్రం రైతులు తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా సత్వరం పూర్తి చేసి సాగు, తాగునీరు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: హంద్రీనీవా సత్వరం పూర్తి చేసి సాగు, త్రాగు నీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులందరూ ఇప్పటికే పొరుగు రాష్ట్రాలు బెంగళూరు, చెన్నై,కేరళ హైదరాబాద్ రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టును సత్వరం పూర్తి చేసి దాని నుంచి హంద్రీనీవా పనులు సత్వరం పూర్తిచేసి జిల్లాలోని దాదాపు 3 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించాలని కోరారు. ఉపాధి హామీ పనులు పెట్టకపోవడంతో వలస కూలీల సంఖ్య పెరిగిపోతుందని ఉపాధి హామీ పథకాన్ని రెండు వందల రోజులకు అమలు చేయాలని కోరారు. సర్పంచుల నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కకు మళ్లించడానికి సిపిఐ తప్పు పడుతుందన్నారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న మామిడి, చిని,అరటి,నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ పి కుంట సోలార్ రైతులకు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు ఏమాత్రం సరిపోవని మరో లక్ష జమ చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్.పి కుంట, తలుపుల ప్రభుత్వ ఆసుపత్రులు ప్రారంభించినప్పటికి ఎందుకు కొత్త భవనాలను వాడడం లేదో తెలపాలన్నారు.. నియోజకవర్గంలో గుంతల మయమైన రోడ్లను పూడ్చే రోజు ఎప్పుడొస్తుందో అన్నారు.. బ్యాంకుల్లో రైతుల రుణాలు వడ్డీ చెల్లిస్తుంటే రెన్యువల్ చేయట్లేదని మొత్తం చెల్లించాలని బ్యాంక్ అధికారులు రైతులను

వేధిస్తున్నారని దీనిపైన కలెక్టర్ జోక్యం చేసుకొని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇషాక్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మచ్చ మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: శ్రీ సత్య సాయి జిల్లాలో ఈనెల 20వ తేదీ ఏపీ ఆర్ జే ఈ. ఏపీ ఆర్ ఎస్ ఎంట్రన్స్ టెస్ట్ లకు పరీక్షలు జరుగుతున్నందున వీటిని పకడ్బందీగా నిర్వహించాలని డిఇఓ కార్యాలయం ఏడి నాగరాజు తెలిపారు. జిల్లాలో పుట్టపర్తి 7, ధర్మవరం 12 కేంద్రాల్లో వీటి పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని, చీఫ్ సూపర్నెంట్లకు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు సమావేశం ఏర్పాటు చేసి వారికి సూచించారు. ఎన్జివిలేటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని వారు సూచించారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు ను ఆమె పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయానికి రావటం అలవాటు చేసుకోవాలని, ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం వలన విజ్ఞానం అందుతుందని, పుస్తక పఠనం మనిషి లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందిస్తుందని ఆమె తెలియజేశారు. గ్రంథాలయ అధికారి మహబూబ్ బాషా,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ మండల కమిటీ ఎంపిక

విశాలాంధ్ర - అగళి : అగళి మండలం తెలుగుదేశం పార్టీలోని పదిమంది తో కూడిన ఐటిడిపి మండల కమిటీని శుక్రవారం నియోజకవర్గ సమన్వయకర్త, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రకటించారు. ఇందులో ఐటీడీపీ మండల అధ్యక్షులుగా ఎంజారప్ప, ఉపాధ్యక్షులుగా నరసింహరాజు, బాబు, ప్రధాన కార్యదర్శిగా గిరీష్, కార్యనిర్వాక కార్యదర్శులుగా శశి కుమార్, నరసింహారాజు, ప్రవీణ్, కార్యదర్శులుగా శ్రీనివాస్, రంగస్వామి, తిమ్మన్న, తదితరులు ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన ఐ టి డి పి కమిటీ సభ్యులు మాట్లాడుతూ తామంతా తెలుగుదేశం పార్టీ బలపేతానికి కృషి చేస్తామని, రానున్న 2024 ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం నుంచి ఐ టీడీపీ కమిటీలో చోటు కల్పించిన మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-బత్తలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ధర్మవరం బాధ్యుడు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. వాటిని ప్రారంభించడానికి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్, కన్వీనర్ నారాయణరెడ్డి, గంటాపురం జగ్గు, తళ్లూరి సతీష్, సురేంద్రనాయుడు, నెట్టెం రమణ, నెట్టెం అశోక్, నాగార్జునరెడ్డి, రంగానాయుడు, చిత్రా నాగభూషణ, గురుప్రసాద్, సూరి పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలు అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరాలను గ్రంథాలయ కార్యదర్శి రమ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు గురించి, అలాగే లోటుపాటులను అడిగి తెలుసుకొని, వేసవి శిక్షణా శిభిరాల నిర్వహణ పట్ల పలు అంశాలపై సూచనలు చేశారు. ఇందులో వేసవి శిక్షణా శిభిరాలకు వచ్చే విద్యార్థులకు, రిసోర్స్ పర్సన్స్ కు గ్రంథాలయ పాఠకులకు ఎండ, వేడి నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, రిసోర్స్ పర్సన్ దాదా పీరా, విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పేదలకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమానం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పేదలకు ఆకలి తీర్చడమే దైవ సేవతో సమానమని సత్య సాయి సేవ సమితి సేవాదళ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు వారి సహాయకులకు (360 మంది) భోజనపు ప్యాకెట్లను వైద్యులు, నర్సుల చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగానే గర్భిణీలకు ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సేవాదళ్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేయుట ఎంతో ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పద్మలతతో పాటు వైద్యులు సత్యసాయి సేవా సమితి వారికి రోగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి మనిషి తనకున్న దానిలో కొంత భాగం సేవ రూపంలో పంచుకోవాలని, అప్పుడే మానవతా విలువలు పెరిగి మానవతకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

చెడును వదిలి ప్రశాంతంగా జీవించండి

విశాలాంధ్ర-లేపాక్షి : చిన్నచిన్న సమస్యలను పెద్ద గొడవలుగా మలుచుకొని కోపతోపాలతో శత్రువులుగా మిగిలే దానికంటే చెడు వ్యసనాలను వదిలి ప్రశాంత వాతావరణంలో జీవించాలని హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్, లేపాక్షి ఎస్ఐ మునీర్ అహ్మద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కొండూరు గ్రామంలో రచ్చ కట్టపై ప్రజలను కూర్చోబెట్టి అవగాహన కల్పించారు. ప్రజలతో పోలీసులు మాట్లాడుతూ కులాలు మతాలు వర్గాలు వీడి అందరూ సమసమానత్వంగా జీవితాలను గడిపినప్పుడే పచ్చని గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏవైనా సమస్యలు ఉంటే న్యాయపరంగా పరిశీలించుకోవాలన్నారు. గ్రామంలో మద్యం మటక జూదము ఎవరైనా నిర్వహించిన సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు.. కుటుంబాలలో ఉన్న చిన్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా తీర్చిదిద్దాలని వారు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ప్రాంగణము నందు శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసల, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగరాజు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని విస్తృత పద్ధతిలో జుగాడ్ సిస్టం ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జాయింట్ సెక్రెటరీ విక్రాంతనాయక్, నాగిరెడ్డి, జావిద్ , మోహన్ నాయక్ ,శ్రీనివాసులు లక్ష్మీనారాయణ ,దయానంద రెడ్డి, కోమలి ,హరీష్ ,మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి: పీహెచ్సీ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. శుక్రవారం తాడిమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సేవలు అందించడంలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూసుకోవాలన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి రోగులు ఎప్పుడు వచ్చిన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందించాలని, హైరిస్క్ గర్భవతులకు స్కానింగ్ ఇతర సౌకర్యాలు కల్పించాలని, వారికి ఇబ్బంది ఉంటే ప్రభుత్వాసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అన్ని సేవలను మరింత మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ అన్ని రికార్డులు, రిజిస్టర్లు, ఫార్మసీ, ల్యాబ్, ఐఎల్ఆర్, లేబర్ రూమ్ మరియు ఆస్పత్రి పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. కృష్ణారెడ్డి, మెడికల్ అధికారులు మహేంద్ర నాథ్, జ్యోతిర్మయి, తహసీల్దార్, ఎంపిడిఓ, ఈఓఆర్డీ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలో అట్టహాసంగా సూపర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం అయింది. ఈ సందర్భంగా శుక్రవారం క్రికెట్ టోర్నీనీ పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలో ఈ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. తొలుత పరిటాల రవీంద్ర చిత్రపటానికి పరిటాల శ్రీరామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఇరుజట్ల క్రీడాకారులతో పరిటాల శ్రీరామ్ పరిచయం చేసుకొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరిటాల శ్రీరామ్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను మరింత ఉత్సాహపరిచారు. టోర్నీలో విజయం సాధించి, విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కూడా ఇస్తాయని తెలిపారు. గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నీలో అవసరమైన

తాగునీరు, మజ్జిగ, అల్పాహారం, సామియాయాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకే ఈ టోర్నీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, నాయకులు ఫణికుమార్, పురుషోత్తం గౌడ్, రాంపురం శీనా, గంగారపు రవి, కేశగాల్ల శీన, నాగురు హుస్సేన్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంబటి సనత్, ఆనందు, వినోదు, చరణ్ ప్రతా ప్, నారాయణస్వామి, వేలూరి సూరి, రియాజ్ పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణములోని బిఆర్ అంబేద్కర్ సర్కిల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు, సిఐటియు నాయకులు ఎస్హెచ్ భాష, ఆదినారాయణ, తదితరులు సుందరయ్య ఫోటోకు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పీడిత ప్రజల ప్రియతమ నేత భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి సుందరయ్య పార్లమెంటు సభ్యులుగా పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన ఘనత, దేశంలో దళిత గిరిజన, మధ్య తరగతి, మైనార్టీలకు, అదేవిధంగా పేద రైతుల, కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ, ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకొని వెళ్లి,పరిష్కారం కోసం స్ఫూర్తిదాయక ఉద్యమాలను

అనేకంగా చేయడం జరిగిందన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకుని పోవాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నామాల నాగార్జున, సిపిఎం నాయకులు హరి, వెంకట స్వామి, టాటా వాహనాల నాయకులు సుబ్రహ్మణ్యం,కుళ్లాయప్ప,కేశవ నాయుడు, ముస్తఫా, ప్రేమా ద్, శేఖర్, శ్రీరాములు,వెంకటేశులు, నారాయణస్వామి పాల్గొన్నారు.

వాలంటీర్లకు నగదు పురస్కారాలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు వరుసగా మూడో ఏడాది పట్టణ వాలంటీర్లకు సేవా మిత్రా సేవా రత్న సేవా వజ్ర అవార్డులు ప్రధానం శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంచ్ చేశారు. ఇందులో భాగంగా ధర్మవరం మున్సిపాలిటీలో సేవా వజ్ర అవార్డుకు ఇద్దరు వాలంటీర్లు ఎంపిక కావడం జరిగిందని, వారిలో ఏతూరి రజిని, ఎస్. నాగ మల్లికార్జున ఎంపికయ్యారని, వీరికి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు నగదు పురస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా సేవ రత్న అవార్డుల్లో ఏడు మంది వాలంటీర్లకు వచ్చిందని.. అందులో కూడేరు షబానా, సిరివెళ్ల పరమేశ్వరి, అల్లాది నారాయణస్వామి, కే. శ్రీకాంత్, షేక్ బాను, బొగ్గు అనిత, చింత శిరీషలు కలరనీ అన్నారు. ఒక్కొక్కరికి 20 వేల రూపాయల నగదు పురస్కారం ఉంటుందన్నారు. తదుపరి సేవా మిత్రా అవార్డులలో 607 మంది వాలంటీర్ల ఎంపిక కావడం

జరిగిందని, వీరికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల నగదు పురస్కారం ఉంటుందన్నారు. మొత్తం మీద ధర్మవరం మున్సిపాలిటీకి 616 మంది వాలంటీర్లకు ఈ అవార్డు రావడం పట్ల కమిషనర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరందరికీ మరో మూడు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాకు పురస్కార నగదును ప్రభుత్వమే జమ చేయడం జరుగుతుందన్నారు. త్వరలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వారి ఆధ్వర్యంలో అవార్డులు పొందిన వారందరికీ అభినందన సభను కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జాతీయస్థాయి జూడో పోటీ లకు మండల పరిధిలోని చికిచెర్ల జడ్పీ హైస్కూల్ బాలికల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల పిడి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 18వ, 19వ తేదీలలో కళ్యాణ దుర్గంలో జ్ఞాన భారతి జూనియర్ కాలేజీలో అండర్ -19 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు జరిగాయి. ఈ పోటీలో 52 కేజీల విభాగంలో కే.మహిత బంగారు పతకం, 48 కేజీల విభాగంలో వై. శ్రీ నిత్య రజతం, 36 కేజీల విభాగంలో సి.నిఖిత బంగారు పథకమును సాధిం చడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులు జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు మధ్యప్రదేశ్లోని భోపాల్ లో జరిగే జాతీ య జూడో స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొనడం జరుగు తుందని వారు తెలిపారు. ఈ విద్యార్థులందరినీ హెచ్ఎం తో పాటు పిడి ప్రతాపరెడ్డి సీనియర్ క్రీడాకారులు ప్రతాప్, నాగార్జునలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పశుగ్రాసం దగ్ధం

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల పరిధిలోని ఈదుల బలాపురం

గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఆదినారాయణ రెడ్డి గడ్డివామికి గురువారం అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. బాధితులు తెలియజేసిన వివరాల మేరకు కొందరు రాజకీయంగా ఎదగనివ్వకూడదని, రాజకీయ కక్షల నేపథ్యంలో వరి, రాగి, మొక్కజొన్న, 10 ట్రాక్టర్ల పశువుల గడ్డివానికి అగ్గి పెట్టారని తెలిపారు. అనుమానితులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. మండల వైసీపీ నాయకులు వెంకటరత్నం, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, ఉప సర్పంచ్ వేణు, ఎల్లారెడ్డి నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితుడు వైసిపి నాయకులు ఆదినారాయణ రెడ్డికి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలి కానీ పశువులు మేసే గడ్డినీ కాల్చివేయడం దుర్మార్గమైన చర్య ఇలాంటి వ్యక్తులు ఎలాంటి పని చేయడానికి అయనా సిద్ధంగా ఉంటారని, కావున ఇలాంటివారిని ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు మా వంతు సహకారం అందజేస్తామని తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: అంగనవాడి కేంద్రాలను కార్యకర్తలు సక్రమంగా

నిర్వహించాలని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ తెలిపారు. శుక్రవారం కొత్తచెరువు లోనే బీసీ కాలనీలో గంగమ్మ గుడి వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ నిర్వహించారు. అక్కడ రికార్డులను పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వము అందించే వాటిని సక్రమంగా వారికి ఇవ్వాలని సూచించారు. పౌష్టిక ఆహారం లోపం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిర్వహిస్తున్న అన్నారు. మెనూ ప్రకారం వారికి ఇచ్చే వాటిని పాలు, గుడ్లు, బాలామృతం, భోజనం పైతరవాటిని సక్రమంగా అందించాలన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. వీఆర్వోలు, బిఎల్వోలుతో సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ కార్డుకు, ఆధార్ కార్డు అనుసంధానము త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ వెంకటరెడ్డి, వీఆర్వోలు వేణుగోపాల్, శ్రీనివాసులు, అంగన్వాడ సూపర్వైజర్ ఎర్రమ్మ, వీఆర్ఏలు శివ, బాబు, సాయి, నరసింహులు, గంగాధర్ పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

విశాలాంధ్ర-గోరంట్ల: మహిళలను అక్రమ సంబంధాలు పెట్టుకుని వేధిస్తుండడంతో పాటు దొంగతనం కేసులో ఒక మహిళను అనవసరంగా కర్ణాటక పోలీసులకు అబద్ధం చెప్పి ఇరికించాడని ఎలాగైనా ఇతని మట్టు పెట్టాలని ఉద్దేశంతో పథకం ప్రకారం హత్య చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కొడవళ్ళు సెల్ఫోన్, 2 ద్విచక్ర వాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. అయితే ఈనెల 4వ తేదీన గోరంట్ల మండలంలోని బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన పాదాల ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన గల గుడ్డపల్లి గ్రామానికి వెళ్ళు దారిలో కల్వర్టు ప్రక్కన గుర్తుతెలియని వడిగేపల్లి పంచాయతీ విఆర్ఓ మునెప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయడం జరిగిందన్నారు. మృతుడు హిందూపురానికి చెందిన ఇలియాజ్ అలియాస్ ఇల్లు అను వ్యక్తిగా గుర్తించామన్నారు. ఈ కేసు పరిశోధనలో హిందూపురం చెందిన లేట్ కావడి దుర్గాప్రసాద్ అలియాస్ దుర్గ గ్యాంగ్ లో ఇలియాజ్ అలియాస్ ఇల్లు ముఖ్య అనుచరుడని దుర్గ చనిపోయిన తర్వాత మిగిలిన ఎరుకల కులమునకు చెందిన స్త్రీలతో అక్రమ సంబంధాలు పెట్టుకుని వేధిస్తూ ఉండేవాడని అంతేకాకుండా ఒక దొంగతనం కేసులో ఈ కేసులోని మొదటి ముద్దాయి మహేంద్ర తల్లి శారదను ఆంధ్ర కర్ణాటక పోలీసులకు అబద్ధం చెప్పి కేసులో ఇరికించి వారి ఇంటిని కుదువ పెట్టి ఆ డబ్బులను దొంగతనం కేసులో దొంగలించబడిన సొత్తుగా పోలీసులకు రికవరీ చేయించాడని, మనసులో కక్ష పెంచుకొని ఎరికల మహేంద్ర అతని బావమరిది ప్రవీణ్ కుమార్ అలియాస్ కాల మరియు స్నేహితుడు సాయి వినయ్ అలియాస్ 999 అందరూ కలిసి ఇలియాజ్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో ఈనెల రెండవ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు మద్యం తాపీ ఇలియాస్ ని హిందూపురం పట్టణ శివారులో ఉన్న లయోలా కాలేజీ గ్రౌండ్లో నిర్మానుష ప్రాంతంలోకి మోటార్ సైకిల్ లో పిలుచుకొని వెళ్లి అతను స్పృహలో లేనప్పుడు ముగ్గురు ముద్దాయిలు పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తి కొడవలితో మద్యం మత్తులో ఉన్న ఇలియాజును గొంతు కోసి మరియు పొడిచి చంపడం జరిగినట్లు విచారణలో తేలిందన్నారు, ఇలియాస్ శవాన్ని మొదటి ముద్దాయి మహేంద్ర కి చెందిన మారుతి కారులో వేసుకొని గోరంట్ల మండలంలోని జాతీయ రహదారి పక్కన గల కలవట్టు పక్కలో పడేయడం జరిగిందన్నారు, 18వ తేదీన గురువారం మధ్యాహ్నం ముగ్గురు ముద్దాయిలు ఎన్నికల మహేంద్ర అతని భావైన ప్రవీణ్ కుమార్ అలియాస్ కాల వారి స్నేహితులు సాయి వినయ్ అలియాస్ 99 లను హిందూపురం శివారులో గల లయోలా కాలేజీ వెనకాల పి సడ్లపల్లి గ్రామ పొలంలో అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన కత్తి కొడవలి మరియు మారుతి కారు రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని ముద్దాయిలను కోటలో హాజరు పరచడం జరిగిందన్నారు, ముద్దాయిలపైన ఒక దారి దోపిడీ కేసు మరియు ఒక గుడిలో ఉండి దొంగతనం కేసులు ఉన్నాయని చనిపోయిన మృతుడు ఇలియాస్ అలియాస్ ఇల్లు పై ఆంధ్ర మరియు కర్ణాటక రాష్ట్రాలలో దాదాపు 60 వరకు కన్నెప్పు దొంగతనాలు మరియు మోటార్ సైకిల్ దొంగలించిన మరియు చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నట్లు బయటపడిందన్నారు, హత్య కేసు చేదించడంలో ఎస్సై బాబు, ఇక్బాల్ బాషా, ఏఎస్ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్ రామా నాయక్, కానిస్టేబుళ్లు రాము, వెంకటేష్, లోకేష్, రెడ్డి భాషా, సురేష్ లు తీవ్రంగా కృషి చేసి నిందితులను పట్టుకోవడం జరిగిందని,వారిని అభినందించడం జరిగిందన్నారు.

సమస్యల పరిష్కారానికి గడపగడప మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని యర్రమంచిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ నాగ మూర్తి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు ఎమ్మెల్యే శంకర్ నారాయణ కు ఘన స్వాగతం పలికి ఇంటింటికి వెళ్ళి ప్రజలతో సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి రాంమోహన్ రెడ్డి, పొగాకు రాంచంద్ర, శ్రీకాంత్ రెడ్డి, శ్యాంసుందర్ నాయక్, చెన్నకేశవుల కొండల రాయుడు, కన్వీనర్ బాబు, డీలర్ మారుతి, శ్రీనివాసులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకరప్ప, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

అగళి : జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని పి. బాడిగెర గ్రామపంచాయతీ పరిధిలోని కంకర వడగుంటనపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సంబంధించిన బుక్ లేట్ లను లబ్దిదారులకు అందజేశారు. మండల కన్వీనర్ మహేంద్ర, ఎంపీపీ రేణుక కామరాజు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిదురమ్మ చంద్రప్ప, మండల ఇన్చార్జి శివన్న, ఎంపీటీసీ సభ్యులు జయమ్మ సురేష్, స్థానిక సర్పంచ్ మధు, సన్నమ్మ రంగప్ప, మంజుల సతీష్, కృష్ణప్ప, రామకృష్ణప్ప, వెంకటస్వామి, కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్ , మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్, బిసి సెల్ నాయకుడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరి: కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు బేరిపల్లి నాగిరెడ్డిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి వైసీపీ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే వార్డులో ప్రతి గడపను సందర్శించి సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు .మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లు,సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.